క్లుప్తంగా...

23 నుంచి సాహిత్య సప్తాహం

మల్కాజిగిరి: సినారె జయంతి(29వ తేదీ)ని పురస్కరించుకొని 23వ తేదీ నుంచి వారం రోజులు సాహిత్య సప్తాహ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అక్షర కౌముది సంస్థ అధ్యక్షుడు తులసి రమణాచార్యులు తెలిపారు. ఆన్‌లైన్ వేదిక ద్వారా ప్రముఖ వ్యక్తుల చేత ప్రసంగం, విద్యార్థులకు వివిధ పోటీలు, కవి సమ్మేళనంతో పాటు పలు కార్యక్రమాలు ప్రతిరోజూ సాయంత్రం 5 గంటల నుంచి 6 గంటల వరకు జరుగుతుందన్నారు. ఆసక్తి గల వారు ఫోన్: 83746 19117, 87905 60365.

బీఆర్‌ఎస్ మేడ్చల్ యూత్ ఉపాధ్యక్షుడిగా వినయ్‌రెడ్డి



వినయ్‌రెడ్డిని అభినందిస్తున్న మంత్రి మల్లారెడ్డి, కొండల్‌రెడ్డి

ఘట్‌కేసర్: మేడ్చల్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ యూత్ ఉపాధ్యక్షుడిగా అవుషాపూర్ గ్రామానికి చెందిన గుర్రం వినయ్‌రెడ్డి శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంత్రి మల్లారెడ్డి, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్‌రెడ్డి, రైతు బంధు జిల్లా సభ్యుడు భిక్షపతిగౌడ్, ఉప సర్పంచ్ ఐలయ్యయాదవ్ వినయ్‌రెడ్డిని అభినందించారు. అనంతరం వినయ్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్‌ఎస్ యూత్, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. వార్డు సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, దయాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్‌తో పేదలకు ఆసరా



సీఎం రిలీఫ్ ఫండ్ అందజేస్తున్న దృశ్యం

రామంతాపూర్: డివిజన్ మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వర్‌రావు శుక్రవారం రామంతాపూర్‌కు చెందిన స్పందనకు రూ.28 వేలు, గౌరమ్మకు రూ.16,500ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగర మేయర్ గద్వాల విజయలక్ష్మీ సహకారంతో డివిజన్ పరిధిలో చికిత్సలు పొందిన పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేస్తున్నట్లు చెప్పారు. పేద మధ్య తరగతి ప్రజలకు సీఎంఆర్‌ఎఫ్ ఆసరాగా నిలుస్తుందన్నారు.

విశేష అలంకరణలో నిమిషాంబికాదేవి అమ్మవారు



బోడుప్పల్: అధిక శ్రావణమాసం మొదటి శుక్రవారం పురస్కరించుకొని మాతా నిమిషాంబికాదేవి అమ్మవారిని మల్లెపూలతో అలంకరించారు. అనంతరం అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో చైర్మన్ వినోద్‌కుమార్, ప్రధాన కార్యదర్శి అశోక్‌కుమార్, కార్యదర్శి శ్రీనివాస్, ఆలయ ధర్మకర్త శ్రీనివాస్‌రావు, శ్రీకాంత్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

దొంగలు అరెస్టు

అల్వాల్: ఇంట్లో దొంగతనానికి పాల్పడిన నిందితుడిని అరెస్టు చేసి సొత్తును స్వాధీనం చేసుకున్నారు. సీఐ ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. వెంకటాపురంలో నివసించే ఎం.చంద్రశేఖర్ స్థానికంగా కిరాణా దుకాణం నిర్వహిస్తుంటాడు. ఈ నెల 17వ తేదీన ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తి ప్రవేశించి బంగారు ఆభరణాల చోరీకి పాల్పడ్డాడు. చంద్రశేఖర్ భార్య లీలావతి ఫిర్యాదు మేరకు పోలీసులు శుక్రవారం నిందితుడు జాయి కిరణ్(25)ను అరెస్టు చేశారు. చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు.

మరో ఘటనలో..

ఇంట్లో దాచి ఉంచిన బంగారపు నగలు చోరీ చేసిన నిందితుడిని అరెస్టు చేసి సొత్తు స్వాధీనం చేసుకున్నారు. సీఐ ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. అల్వాల్ సూర్యనగర్‌లో నివాసముండే నిఖిత సుజయ్, దీవాకర్ ఇంట్లో ఈ నెల 10వ తేదీన బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయి. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని గురువారం నిందితుడు మాసం ప్యాట్రిక్ రిచడ్(22)ను అదుపులోకి తీసుకొని సొత్తును స్వాధీనం చేసుకున్నారు.



టెలిఫోన్ కాలనీలో నిలిచిన వర్షపు నీరు



మౌలాలి గ్రీన్‌హిల్స్ కాలనీలో కారుపై కూలిన చెట్టు



రామంతాపూర్ పెద్ద చెరువు వద్ద జోనల్ కమిషన్ పంకజ, ఈఈ నాగేందర్

ఎటుచూసినా వాన కష్టాలే..

ఉప్పల్: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రధాన రహదారులు ఛిద్రమయ్యాయి. వరంగల్ జాతీయ రహదారిపై గుంతలు తేలడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. జీహెచ్ఎంసీ అధికారులు ఈఈ నాగేందర్, డీఈ నిఖిల్‌రెడ్డి తదితరులు సర్కిల్ పరిధిలోని లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. జోనల్ కమిషనర్ పంకజ, ఈఈ నాగేందర్, ఇతర సిబ్బందితో కలిసి రామంతాపూర్ పెద్ద చెరువును సందర్శించారు.

మల్కాజిగిరి: మల్కాజిగిరిలో వర్షం జోరు శుక్రవారం కొనసాగింది. మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని ఆరు డివిజన్లకు ఏర్పాటు చేసిన మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్ అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు వర్షం నీరు సాఫీగా వెళ్లడానికి చర్యలు తీసుకుంటున్నారు.

- ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ కార్పొరేటర్ ఎస్ఎండీసీ కాలనీ, సత్తిరెడ్డినగర్ కాలనీ, షిరిడీనగర్ ప్రాంతాల్లో ఇంజినీరింగ్ విభాగం అధికారులతో కలిసి పర్యటించారు.
- మల్కాజిగిరి కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే చొరవతో చాలా కాలనీల్లో బాక్స్ డ్రైన్ల నిర్మాణం పూర్తయ్యిందని, దీంతో ముంపు సమస్య దాదాపు పరిష్కారమైందన్నారు.



ఉప్పల్ - వరంగల్ ప్రధాన రహదారి దుస్థితి

- మల్కాజిగిరి సర్కిల్‌లో ముంపు సమస్య పరిష్కారంలో ప్రజాప్రతినిధులు విఫలమయ్యారని మేడ్చల్ డీసీసీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ అన్నారు. శుక్రవారం ఆయన బండ చెరువు కింద ప్రాంతంలో పలు కాలనీలను పరిశీలించారు.

కాలనీల్లో ఎటుచూసినా వరదే..

మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పంచవటికాలనీ, విహారికకాలనీ, బుద్ధానగర్ కాలనీలు ఇంకా వరదలోనే ఉన్నాయి. శుక్రవారం కాంగ్రెస్ నాయకులు తుంగతుర్తి రవి కాలనీల్లో పర్యటించారు. మేడిపల్లి మండలం 2021లో వచ్చిన భారీ వర్షాలకు పీర్జాదిగూడలో పలు కాలనీలు నీట మునిగాయి. ఆయన మాట్లాడుతూ అప్పట్లో మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ రూ.110 కోట్లు కేటాయించారని, కానీ ఇప్పటి వరకు కొన్ని కాలనీల్లో పనులు ప్రారంభానికి నోచుకోకపోగా.. కొన్ని కాలనీల్లో పనులను ప్రారంభించి వదిలేశారన్నారు. ఇప్పటికైనా స్పందించాలని, లేదంటే పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు.

రామంతాపూర్: రామంతాపూర్, హబ్సిగూడ డివిజన్ల పరిధిలోని బస్తీలు, కాలనీల్లో అంతర్గత రోడ్లతో పాటు ప్రధాన రహదారుల్లో భారీగా వరద నీరు నిలిచింది. డీమార్ట్ నుంచి ఇందిరానగర్ వెళ్లే రోడ్డు, చర్చి కాలనీ రోడ్డుపై అడుగుకో గుంత ఏర్పడింది.



దీనదయాళ్‌నగర్‌లో నాలాలో మృతి చెందిన ఆవును తీస్తున్న రెస్క్యూ టీమ్



రామంతాపూర్ రాంరెడ్డినగర్ నుంచి టీవీ కాలనీకి వెళ్లే రోడ్డు



రామంతాపూర్ చర్చి కాలనీ నుంచి ప్రధాన రహదారికి వెళ్లే రోడ్డు



వెస్ట్ వెంకటాపురంలో అడ్డుగా ఉన్న నిర్మాణాన్ని తొలగింపజేస్తున్న కార్పొరేటర్ సబితకిషోర్



సత్తిరెడ్డినగర్‌లో నాలాను పరిశీలిస్తున్న మల్కాజిగిరి కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్



ఈస్ట్ ఆనంద్‌బాగ్‌లో ప్రజలతో మాట్లాడుతున్న నందికంటి శ్రీధర్



పంచవటి కాలనీ రోడ్డు నంబర్-4లో వరద



విహారిక కాలనీలో నీట మునిగిన రోడ్లు

బోధకులుగా పనిచేసేందుకు దరఖాస్తుల ఆహ్వానం

బోడుప్పల్: హైదరాబాద్ జిల్లా గిరిజన సంక్షేమ గురుకుల బాలికల విద్యాలయంలో 2023-24 సంవత్సరానికి తాత్కాలికంగా ఉపాధ్యాయ, అధ్యాపకులుగా ఆంగ్ల మాధ్యమంలో బోధించుటకు అర్హత గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు రీజనల్ కో ఆర్డినేటర్ పీఎస్ కళ్యాణి ఓ ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు ఫారాన్ని బోడుప్పల్‌లోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో వచ్చేనెల 1వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు సమర్పించాలని తెలిపారు. దరఖాస్తుదారులు డెమో, ఇంటర్వ్యూలకు వచ్చేనెల 2వ తేదీన ఉదయం 9 గంటలకు గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల బోడుప్పల్‌కు ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో హాజరుకావాలని సూచించారు. ఖాళీల వివరాలను జూనియర్ లెక్చరర్స్-02, (గణితం -1, కెమిస్ట్రీ-1) పీజీటీ-03 (ఆంగ్లం-1, బయాలజికల్ సైన్స్-1, ఫిజికల్స్ సైన్స్-1) మరిన్ని వివరాల కోసం ఫోన్: 83339 25387.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



రాజీవ్‌గాంధీ వీకర్ సెక్షన్‌లో వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

అల్వాల్: వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పీహెచ్‌సీ డాక్టర్ ప్రసన్నలక్ష్మీ అన్నారు. శుక్రవారం అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ వీకర్స్ సెక్షన్ కాలనీలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా వర్షాకాలంలో నేపథ్యంలో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. వివిధ సమస్యలు ఉన్నవారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు అరుణ, జగన్, సీహెచ్‌వో రాము, ఏఎస్ఎం కల్పన ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలి

బోడుప్పల్: ముంపు ప్రాంతాలను ముందస్తుగా గుర్తించి సహాయక చర్యలు చేపట్టాలని మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య అధికారులకు సూచించారు. శుక్రవారం బోడుప్పల్ రా చెరువు, చెంగిచర్ల చింతల చెరువును అదనపు కలెక్టర్ పరిశీలించారు. ముంపు ప్రాంతాల వివరాలను బోడుప్పల్ కమిషనర్ వేణుగోపాల్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. అధికారులు, సిబ్బంది 24 గంటలు పర్యవేక్షణ చేయాలని సూచించారు. కంట్రోల్ రూమ్స్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.



చెరువును పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య

పోచమ్మ బోనాలకు ఏర్పాట్లు

ఉప్పల్: ఉప్పల్‌లో ఆదివారం నిర్వహించనున్న నల్ల పోచమ్మ బోనాలకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కార్పొరేటర్ రజిత పరమేశ్వర్‌రెడ్డి, ఆలయ కమిటీ పెద్దలు తెలిపారు. ఉప్పల్ నల్ల పోచమ్మ ఆలయం వద్ద ఏర్పాట్లను గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ నిర్వాహకులు, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి శుక్రవారం రజిత పరమేశ్వర్‌రెడ్డి పరిశీలించారు. ఉప్పల్, ఇతర ప్రాంతాల నుంచి బోనాలకు పెద్దఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున వారికి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో దుబ్బ నర్సింహారెడ్డి, కాంగ్రెస్ నాయకులు మందుముల పరమేశ్వర్‌రెడ్డి, పోగుల దయాకర్‌రెడ్డి, జీహెచ్ఎంసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఉప్పల్ నల్ల పోచమ్మ ఆలయం వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రజిత తదితరులు

తుమ్మచెరువు నిండిన ప్రతిసారీ ఇబ్బందే..

మేడ్చల్‌రూరల్: మేడ్చల్ పట్టణంలోని తుమ్మచెరువు నిండిన ప్రతిసారీ తమకు ఇబ్బందులు కలుగుతున్నాయని, అధికారులు తమ కాలనీలోకి నీరు రాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని వినాయక్‌నగర్ కాలనీవాసులు కోరారు. శుక్రవారం కాలనీవాసులు మీడియా సమావేశంలో మాట్లాడారు. తుమ్మచెరువు నిండితే నీటి మట్టం తగ్గేందుకు కాలువలు, అలుగులు లేకపోవడంతో చెరువు కట్టలు తెగి నీరు కాలనీల్లోకి చేరి కాలనీవాసులకు ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. గతంలో పలుమార్లు కలెక్టర్, తహశీల్దార్, ఇతర శాఖల అధికారులకు విన్నవించినా ఎలాంటి జాగ్రత్త చర్యలు చేపట్టలేదన్నారు. నాలుగు రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో చెరువు అలుగులు పోసే స్థితికి చేరిందని వెంటనే అధికారులు స్పందించి రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. లేదంటే చెరువు కట్టలు తెగి కాలనీవాసులు బిక్కుబిక్కుమంటూ గడపాల్సి వస్తుందన్నారు. సమావేశంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి పాండుగుప్త, సభ్యులు రాంచందర్, సుదర్శన్‌రెడ్డి, రాజేశ్, శైలేందర్, రాజుగౌడ్ పాల్గొన్నారు.



వినియోగదారులకు మెరుగైన సేవలందించాలి



మల్కాజిగిరి: వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని ఆర్‌బీఐ విశ్రాంత సీజీఎం సీఎస్ మూర్తి అన్నారు. శుక్రవారం ఈస్ట్ ఆనంద్‌బాగ్‌లో ఐసీఐసీఐ నూతన బ్రాంచిని ట్రేడ్ యూనియన్ నాయకుడు ఎ.లింగారెడ్డి, రిటైర్డ్ రైల్వే డీజీఎం షకీల్ అహ్మద్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ సుబ్బారావు, ఇతర అధికారులు శ్యామ్, రాజేష్, షరాఫ్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



మల్లాపూర్: మల్లాపూర్ డివిజన్ సింగం చెరువు తండాకు చెందిన తెజావత్ జైదిరాం కాలును అనారోగ్య కారణంతో తీసివేశారు. విషయం తెలుసుకున్న బీఎల్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి శుక్రవారం ఆయనను ఆస్పత్రిలో పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. బీఎల్ఆర్ ట్రస్ట్ ప్రతినిధులు కటార్ల భాస్కర్, సింగం చెరువు తండావాసి పీరునాయక్ తదితరులు ఉన్నారు.

పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

మేడ్చల్‌రూరల్: మేడ్చల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ స్నేహలత తెలిపారు. కళాశాలలో వివిధ కోర్సులలో మిగిలిన సీట్ల కోసం ఈ నెల 28న స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నామని ఆసక్తి గల విద్యార్థుల దరఖాస్తులను ఈ నెల 25 నుంచి 27వ తేదీల్లో స్వీకరించి 28న కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు వివరించారు. ఆసక్తి గల విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాలలో సంప్రదించాలని కోరారు.

శ్రీవారి సన్నిధిలో ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి

హబ్సిగూడ: తిరుమల తిరుపతి దేవస్థానంలోని శ్రీవేంకటేశ్వర స్వామిని శుక్రవారం ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి దర్శించుకున్నారు. బీఆర్‌ఎస్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, రవీందర్‌రెడ్డి, భాస్కర్, విజయలక్ష్మీ, బాలకృష్ణేశ్వర్, బాలకృష్ణ, సాయితేజరెడ్డి ఉన్నారు.



అనాథ పిల్లలకు చేయూత

అల్వాల్: అనాథ పిల్లలకు చేయూత అందించడం అభినందనీయమని వాగ్మీకరావు ఫౌండేషన్, ఫ్రెండ్స్ చారిటీ వ్యవస్థాపకులు చెన్నమనేని వాసుదేవ్ రావు, రాజశేఖర్ అన్నారు. వీరేన్ పుట్టిన రోజును పురస్కరించుకొని శుక్రవారం అల్వాల్‌లోని అనాథాశ్రమంలో చిన్నారులకు పెయింటింగ్ కలర్స్ బాక్స్ కిట్స్‌ను వారు అందజేశారు. వీవీఆర్ గ్రూప్ చైర్మన్ వెన్నమనేని విష్ణురావు తదితరులు ఉన్నారు.

వినియోగదారుల మన్ననలు పొందాలి



మల్లాపూర్ మాణిక్ చంద్ రోడ్డులో భారత్ పెట్రోల్ బంక్‌ను ప్రారంభిస్తున్న మేనేజర్ గురురాజ్

మల్లాపూర్: వినియోగదారుల మన్ననలను పొందినప్పుడే వ్యాపారం అభివృద్ధి చెందుతుందని భారత్ పెట్రోల్ టెరిటరీ మేనేజర్ గురురాజ్, ఇంజినీర్ సత్యజిత్ సాహూ, ఎస్ఓ జయశ్రీ అన్నారు. మల్లాపూర్ గ్రీన్ హిల్స్ కాలనీలో మాణిక్ చంద్ వెళ్లే ప్రధాన రహదారిలో నూతనంగా ఏర్పాటు చేసిన భారత్ పెట్రోల్ బంక్‌ను వారు ప్రారంభించారు. అమ్మ ఫిల్లింగ్ స్టేషన్ యాజమాన్యం నరేష్‌కుమార్, నిఖిలేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్‌లో స్మైల్ టీమ్ దాడులు

- ఐదుగురు బాలకార్మికులకు విముక్తి
- యజమానులపై కేసులు నమోదు

మేడ్చల్‌రూరల్: మేడ్చల్ పట్టణంలోని పలు దుకాణాలు, వ్యాపార సంస్థలపై స్మైల్ టీం శుక్రవారం దాడులు నిర్వహించి ఐదుగురు బాలకార్మికులకు విముక్తి కల్పించింది. బాలకార్మికులను పనిలో పెట్టుకున్న యాజమానులపై మేడ్చల్ పోలీసులు కేసులు నమోదు చేశారు. మేడ్చల్ సీఐ నర్సింహరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని మదీనా గ్లాస్, హాట్‌చిప్స్, కిరాణా షాపుల్లో దాడులు నిర్వహించిన స్మైల్ టీమ్ వారి వద్ద పనిచేస్తున్న ఒరిస్సా, చత్తీస్‌ఘడ్, తమిళనాడు రాష్ట్రాలతో పాటు రాష్ట్రంలోని మహబూబ్‌నగర్ ప్రాంతానికి చెందిన మైనర్లు షాహిద్‌ఖాన్, మనోజ్ బారి, సత్వంతిన్ జాంగ్రే, సూర్య, సాయిచరణ్‌కు విముక్తి కల్పించారు. వారిని పనిలో పెట్టుకున్న యజమానులు మదీనా గ్లాస్, రాజశేఖర్, కిరణ్, రవి, శేఖర్‌ను అదుపులోకి తీసుకుని మేడ్చల్ పోలీసులకు అప్పగించారు. ఈమేరకు మేడ్చల్ పోలీసులు వారిపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహరెడ్డి మాట్లాడుతూ మైనర్లను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరమని, పనిలో చేర్చుకుంటే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II,
1ST FLOOR, TRIVENI COMPLEX, ABIDS, HYDERABAD-500001.

O. A. No. 379 OF 2023

SUMMONS UNDER SUB-SECTION (4) OF SECTION 19 OF THE ACT, READ WITH SUB-RULE (2A) OF RULE 5 OF THE DEBT RECOVERY TRIBUNAL (PROCEDURE) RULES 1993.

BETWEEN:
State Bank of India
SME Centre, Main Branch, at Patny Circle, Secunderabad.
Represented by its Chief Manager ...Applicant
AND
1. M/s. VIRAJ Aryan Enterprises, Represented by its Proprietor Madhusudhan Jatavath 2-4-640/6, 1st floor, Plot No.3/B, & 4, Sy No.113 & 116, Nagole Village, Uppal Mandal, Medchal - Malkajgiri District - 500 039. Telangana (State)
2. Madhusudhan Jatavath S/o.Ramulu Jatavath Proprietor of M/s. Viraj Aryan Enterprises, Aged 38 years Occ : Business, Address: 2-4-45, New Nagole Road No.3, Saroor nagar, Ranga Reddy District - 500 035. ...Defendants

SUMMONS / SUBSTITUTED SERVICE BY WAY OF PAPER PUBLICATION

Whereas O.A.No. 379 of 2023 is listed before the presiding officer/Registrar on 23-08-2023. (Date of filing 13-03-2023, Last date of hearing 11.07.2023)

Whereas the Hon'ble Tribunal is pleased to issue summons/notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs. 37,17,772/-. (Rupees Thirty seven Lakhs & Seventeen Thousand & Seven Hundred & Seventy Two only)

In accordance with Sub-section (4) of Section 19 of the Act, you, the defendants are directed as under.
(I) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted.
(II) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application.
(III) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties.
(IV) You shall not transfer by way of sale, lease, or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal.
(V) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the Bank or Financial Institutions holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant to appear before Registrar on 23-08-2023 at 10.30 A.M. failing which the application shall be heard and decided in your absence.

Given under my hand and the seal of this Tribunal on this 17th day of July, 2023.

// By Order of the Tribunal//

Sd/- REGISTRAR
Debts Recovery Tribunal-II
1st floor, Triveni Complex, Abids, Hyderabad- 500001.